RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | ఆదివారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 298 | నవంబర్ 02, 2025 | వెల : రూ.3-00



ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

2లో..

# జై బీసీ

- ప్రజాపోరాటాలతో న్యాయసాధన
- బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ సిద్ధం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- 42% అమలుకు బాపూ ఘాట్‌లో విశాల ప్రార్థన సభ
- హాజరైన వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు



**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఆధ్వర్యంలో లంగర్‌హౌస్‌లోని బాపూ ఘాట్‌లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలును డిమాండ్ చేస్తూ విశాలమైన ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను సమానంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. బీసీలకు సముచిత రిజర్వేషన్లు ఇవ్వకపోతే సమాజంలో అసమానతలు మరింత పెరుగుతాయని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని, ప్రజా పోరాటాల ద్వారా ఈ న్యాయాన్ని సాధించాలన్నారు. మాజీ ఎంపీ హనుమంతు రావు మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం కొనసాగుతున్న పోరాటం ఇప్పుడు మరింత బలపడుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల శాతం దృష్ట్యా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోవడం అన్యాయం అని అభిప్రాయపడ్డారు. ఈ ప్రశ్నను ప్రజా ఉద్యమంగా మలచాలని, అన్ని వర్గాలూ మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులు, వివిధ బీసీ సంఘాల నాయకులు, యువత, మహిళా ప్రతినిధులు పాల్గొని, రిజర్వేషన్ల పెంపు, అమలు వంటి అంశాలపై చర్చించారు. బీసీల సామాజిక, ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే రాష్ట్ర అభివృద్ధికి పునాదిగా భావించాలని కమిషన్ సభ్యులు సూచించారు.

బాపూ ఘాట్ పరిసరాలు "జై బీసీ" నినాదాలతో మార్మోగాయి. సామాజిక న్యాయం సాధనలో ఈ సభ మైలురాయిగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు.

# రైతు ప్రభుత్వం కాదు.. రాక్షస ప్రభుత్వం



- బిజెపి మండల అధ్యక్షులు పరశురామ్ ఎడపల్లి

**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తెలంగాణ రాష్ట్రంలో వరి కోతలు ప్రారంభమై నెలరోజులు గడిచిన ఇంతవరకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం వేయకపోవడం దారుణం, ప్రస్తుతం తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాదని అది రాక్షస ప్రభుత్వం అని అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోతే ఆదుకోవాలనే సోయి కూడా లేదని, మంత్రులు అందుకే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బిజిగా ఉన్నారని బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్, విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో మద్యం షాపులకు రెండు నెలల ముందే నోటిఫికేషన్ జారీ చేసి ఆశావాహుల నుండి ఆదాయం పొందడం కోసం గడువు పొడిగించిన ప్రభుత్వం రైతులు పండించిన పంట నెల రోజుల ముందే కోతకు వస్తుందని ఊహించి కొనుగోలు కేంద్రాలు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు.

ఒకవేళ రైతుల పట్ల తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే వెంటనే ధాన్యాన్ని తూకం వేయించి తడిసిన రంగు మారిన మొలకెత్తిన ధాన్యాన్ని తరుగు తాలు ఏలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని బోయినిపల్లి తహశీల్దార్ కు వినతిపత్రం ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నర్సింహ చారి, అమెరిశెట్టి గంగయ్య ,రాజురి కిరణ్ ,సుంకపాక ప్రభు, అన్నెమల్ల మోహన్ బాబు, శ్రావణపెల్లి అనిల్ కుమార్, మాడిశెట్టి విజయ్, సూదుల సాయికుమార్ ,సింగరి వెంకటేష్ ,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం..!




- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

**వేద న్యూస్, వేములవాడ:**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని భిక్షాటన చేస్తూ వేములవాడ లో తెలంగాణ తల్లి చౌరస్తా లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన ఎందుకు లేదని వారు అన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మీ పిల్లలకు ఉన్నతమైన చదువులను అందిస్తానని హామీలు ఇస్తూ ,ప్రస్తుతం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్లు ఎందుకు ఇవ్వడంలేదని అన్నారు. అధికారంలోకి రావడం కోసం మాయమాటలు చెబుతున్నారు ఉప ఎన్నిక పైన ఉన్న శ్రద్ధ ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల పైన ఎందుకు లేదు,స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్లు పైన ఆధారపడి చదివె విద్యార్థులు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడడం లేదా ? కళాశాలలకు విద్యార్థులు వెళ్లి సర్టిఫికెట్లు ఇవ్వమని అడిగితే రియంబర్స్మెంట్ మీరే కట్టాలని వేధిస్తున్న పరిస్థితి యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారన్నారు. దీని ద్వారా విద్యార్థుల భవిష్యత్తు రోడ్ల పైన పడుతున్న పరిస్థితి విద్యార్థులు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడం ద్వారానే రోడ్ల మీదికి వచ్చి అనేక ఆందోళనలో పోరాటాలు చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అణచివేసే కుట్ర పన్నుతుంది తప్ప విద్యార్థుల సమస్యని పరిష్కరించడంలో ఏమాత్రం కూడా ముందుకు పోవడం లేదని వారు ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పునే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారసత్వంగా ముందుకు తీసుకు వెళ్తూ విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భిక్షాటన చేస్తూ ఉంటే ప్రజలు సంపూర్ణంగా మాకు తెలియజేస్తూ మీ పోరాటాల్లో మేము కూడా భాగస్వామ్యం అవుతామని విద్యార్థులకు నాయకులకు ధైర్యం చెబుతూ పోరాటాలను కొనసాగివ్వాలని ప్రజలు భారీ సంఖ్యలో ఈరోజు చేపట్టిన భిక్షటన లో తెలియజేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థులకు రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్ గా అది శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు జిల్లాలో ఎంతో మంది విద్యార్థులు వారి చదువులకు దూరం అవుతున్న సంగతి వారికి ప్రత్యక్షంగా తెలుసు దీన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లే విధంగా కృషి చేయాలని, దీనిపైన నిర్ణయం తీసుకొని విద్యార్థులకు రావాల్సిన బకాయిలను విడుదల చేసే విధంగా వారు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కదారీ శివ, నాయకులు సాయికుమార్ , నందిని , నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలి




- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**

తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇటీవల తుఫాన్ తో జిల్లాలో జరిగిన నష్టం అంచనాలు రూపొందించడంపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల తుఫాన్ కారణంగా పాక్షికంగా, పూర్తిగా నష్టపోయిన ఇండ్ల వివరాలను రెవెన్యూ అధికారులు, పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు, రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు నష్టంపై ఆర్అండ్ బీ, పీఆర్ అధికారులు, స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు, రెసిడెన్షియల్ హాస్టళ్ల, ప్రభుత్వ శాఖల భవనాల్లో లీకేజీలపై డీఈఓ, డీడబ్ల్యూఓ, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల లీకేజీలు, మరమ్మత్తుపై నీటి పారుదల శాఖ అధికారులు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్లలో నష్టం అంచనాలు సెస్ అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి నివేదికను మంగళవారంలోగా అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఈఈ ఆర్అండ్ బీ నరసింహాచారి, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, సెస్ ఎండీ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**వేద న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా :**

కురుపాం నియోజకవర్గం, కురుపాం మండలం, బియ్యాలవలస గ్రామంలో మండల కన్వీనర్ కె.వి.కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర ట్రైకార్ బోర్డ్ డైరెక్టర్ పువ్వల లావణ్య, నియోజకవర్గ మహిళ కార్యదర్శి వెంపటాపు భారతి, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, ఎంపీడీవో ఉమామహేశ్వరి, నాయకులు ధులికేశ్వరరావు, మురళి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతే 'బల్మూరి' బలగం



**వేద న్యూస్, హుజూరాబాద్:**

ఉద్యమమే ఊపిరిగా.. పోరాటాలే అస్త్రాలుగా ముందుకు సాగిన యువ కెరటం అతను.. గత పాలకుల వైఫల్యాలపై క్షేత్రస్థాయిలో నికరంగా నిలబడి కొట్లాడిన నాయకుడు..కాదు.. కార్యకర్త ఆయన.. విద్యార్థి, నిరుద్యోగ యువత పక్షాన వారి తరఫున గళం వినిపించిన సదరు నాయకుడు.. పెద్దల సభకు చిన్న వయసులో ఎన్నికయి ఆ ఘనతను దక్కించుకున్నారు. విద్యార్థి, నిరుద్యోగ యువత పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలు, యువతకు మధ్య వారధిగా ముందుకు సాగుతున్న జనం నాడి తెలిసిన డాక్టర్...ఆ లీడర్.. చిన్న వయసులోనే జాతీయ పార్టీ కాంగ్రెస్‌కు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, శాసన మండలి సభ్యుడిగా, ఏఐసీసీ సభ్యుడిగా సేవలందిస్తున్న సదరు నాయకుడు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ బల్మూరి వెంకట్. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి అత్యంత చిన్న వయసులో ఎమ్మెల్సీగా ఎన్నికయిన ఘనత ఆయనకే దక్కింది. 1992 నవంబర్ 2న జన్మించిన ఆయన.. చిన్న వయసులోనే తెలంగాణ శాసన మండలిలో అడుగుపెట్టారు. విద్యార్థి నేతగా గుర్తింపు పొందిన బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎస్‌యూఐ వారు ఘనంగా నిర్వహించేలా హైదరాబాద్ నారాయణగూడలోని బల్మూరి వెంకట్ కార్యాలయంతో పాటు హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో ఏర్పాట్లు చేసుకున్నారు. కరుడుగట్టిన కాంగ్రెస్‌వాది

కాంగ్రెస్ పార్టీలో అంకితభావంతో పని చేసే నాయకుడు కాదు.. కార్యకర్త బల్మూరి వెంకట్ అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా గత ప్రభుత్వ హయాంలో ఆయన ప్రజలపక్షాన అనే ఆందోళనలు చేశారు. ఈ క్రమంలోనే ఆయనపై 88 కేసులు నమోదు కావడం గమనార్హం. పార్టీలో అంకిత భావంతో పని చేసే నాయకుడిగా బల్మూరి వెంకట్ గుర్తింపు పొందిన క్రమంలోనే ఆయనకు హుజూరాబాద్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, నమ్మకస్తుడిగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంది. బల్మూరి వెంకట్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు ప్రారంభం



**వేద న్యూస్, టేక్మాల్ :**

టేక్మాల్ మండలం ఎల్లంపల్లి తండా లో ఐకెపి వరి కొనుగోలు కేంద్రంను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ షేక్ మజహర్ జోగిపేట మార్కెట్ కమిటీ మెంబర్ రాజేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కేంద్రాలలో ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ. 2,389, బీ-గ్రేడ్కు రూ. 2,369 చొప్పున ధర ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గోపాల్, సీసీ సాయిబాబా, కేంద్రం నిర్వాహకులు చౌహన్ అశ్విని, వి ఓ ఏ మండల సమైక్య అధ్యక్షులు నవనీత, తారా సింగ్, నరేందర్, సంగమేశ్వర్, రమేష్, ప్రభు, రాజు, రైతులు, గ్రామస్థులు,నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వేద న్యూస్, వేములవాడ :**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం హన్మాజీపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పీ హెచ్ సీ లో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ

దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని తెలిపారు.

**మెనూ ప్రకారం భోజనం అందించాలి**

వేములవాడ మండలం హన్మాజీపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, సిబ్బంది రిజిస్టర్లు తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యా బోధనను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

# తల్వార్లతో యువకులు హల్‌చల్..!


**- ముగ్గురపై కేసు నమోదు : ఇన్స్పెక్టర్ కృష్ణ**




**వేద న్యూస్, సిరిసిల్ల:**

సిరిసిల్ల పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కల్గించి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ముగ్గురు వ్యక్తులపై పట్టణ పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి, వారిని రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ వెల్లడించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ పట్టణంలోని సుందరయ్య నగర్, సిక్కువాడకు చెందిన ముగ్గురు వ్యక్తులు %-% బుర్వాని నరసింగ్ అలియాస్ బుర్వాని నరసింహ సింగ్, రాజేష్ సింగ్ , బురాని గోపాల్ సింగ్, లు తల్వార్లతో (పెద్ద కత్తులతో) రోడ్డు మీదికి వచ్చి భయంకరంగా అరుస్తూ, వారిలో వారు ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటూ చుట్టూపక్కల ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. ఈ ఘటన ప్రజా శాంతికి తీవ్ర భంగం కల్గించింది.సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే స్పందించి, ఆ ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి మూడు తల్వార్లను స్వాదీనం చేసుకున్నారు. ప్రజా శాంతికి భంగం కల్గించినందుకుగాను వారిపై కేసు నమోదు చేసి, ఈ రోజు రిమాండ్‌కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# అస్తవ్యస్తంగా తండా రోడ్డు పరిస్థితి..!



**వేద న్యూస్, అక్కన్నపేట:**

అక్కన్నపేట మండలం మల్చేరు గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బతండా గ్రామ రోడ్డును అక్కన్నపేట భారతీయ జనతా పార్టీ కార్యదర్శి బానోత్ అనిల్ నాయక్ పరిశీలించారు. దుబ్బతండా గిరిజన గ్రామ తండా రోడ్డు పరిస్థితి అస్తవ్యస్తంగా మారి తండావాసులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ మండలంలో ఉన్న అన్ని గిరిజన తండాలకు రోడ్లు శాంక్షన్ చేసా అని చెప్తున్నారన్నారు. కానీ రోడ్ల పరిస్థితి అస్తవ్యస్తంగా మారి గిరిజన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కమిషన్ల కోస కొంతమంది కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని, మంత్రులను తప్పుదువ పట్టిస్తున్నారని ఆరోపించారు. రోడ్డు సాంక్షన్ అయిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు తప్పుడు సమాచారం ఇస్తున్నారని మండి పడ్డారు. రోడ్డు అయిపోయిందని మరమ్మత్తు అంటూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని వెల్లడించటం. ఇది ఒక గిరిజన తండా దుబ్బతండ సమస్యనే కాదనీ మండలంలో ఉన్న చాలా వరకు తండాలకు రోడ్డు పరిస్థితి అధోగతిగా ఉందన్నారు. ఈ పనులపై అధికారులను నియమించి తక్షణమే రోడ్డు పనులను ప్రారంభించాలని మంత్రిని కోరారు. లేకుంటే భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట మండల శాఖ పక్షాన పోరాడుతమని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొంతమంది నాయకులు వారి కమిషన్ల కోసం కాంట్రాక్ట్ తీసుకొని రోడ్లు మరమ్మతు చేయకుండా వదిలేస్తున్నరన్నారు. వారం రోజుల్లోపే దుబ్బతండాకు రోడ్డు పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**- బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ**

**వేద న్యూస్,శాయంపేట:**



అకాల వర్షాలు కారణంగా రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ శాయంపేట మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ

మండల పరిధిలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పత్తి,మొక్కజొన్న, , వరి పంటలు తీవ్ర నష్టం జరిగింది. పంటలు నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

రైతుల పరిస్థితిని ప్రత్యక్షంగా వారు పరిశీలించారు.

రైతు కష్టానికి విలువ ఇచ్చే ప్రభుత్వం కావాలి, కానీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మాటలకే పరిమితమైపోయింది అన్నారు .వేలాది ఎకరాల్లో పంటలు నాశనం అయినా, ఇప్పటివరకు ఎలాంటి పంట నష్ట పరిహారం చర్యలు తీసుకోలేదు అన్నారు . ప్రభుత్వం రైతుపై చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనం అని తెలిపారు. ప్రతి నష్టపోయిన రైతుకు నష్టపరిహారం తక్షణం ప్రకటించాలి.పంట బీమా పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి. రాబోయే పంట సీజన్ కోసం విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలి. నష్టపోయిన గ్రామాలను సర్వే చేయించి రాష్ట్ర బృందం ద్వారా అంచనా వేయించాలి అన్నారు.ప్రభుత్వం స్పందించకపోతే, బిజెపి రైతులతో కలిసి రోడ్డెక్కి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుంది అని వారు హెచ్చరించారు. రైతు అన్నదాత అతనిని రక్షించడం ప్రభుత్వ ధర్మం. ఈ ధర్మాన్ని విస్మరించిన ప్రభుత్వానికి రైతులు తగిన గుణపాఠం చెబుతారు. బిజెపి ఎల్లప్పుడూ రైతు పక్షానే ఉంటుందని రైతుల కష్టాన్ని గుర్తించని ప్రభుత్వం, ప్రజల కష్టాన్ని ఎలా గుర్తిస్తుందని వారు అన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన నిశితకు సన్మానం



**వేద న్యూస్, ఇల్లంతకుంట :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన బొంగోని నిశిత ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా గ్రామ గౌడ సంఘ సభ్యులు శనివారం గౌడ సంఘ భవనంలో ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు కూడా నిశితను సన్మానించారు. గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు మాట్లాడుతూ మొదటి దశలోనే నిశిత ఎంబీబీఎస్ సీటు సాధించడం గౌడ సంఘానికి గర్వకారణం. గ్రామ యువత ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్, మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, అంతటి శ్రీకాంత్, బండారి నర్సయ్య, ముత్యం మల్లయ్య, సుదగోని నాగేంద్ర, అంతటి రాజయ్య, ఓల్లాల నాగరాజు, సల్లూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష,జరిమానా తప్పదు

**వేద న్యూస్, వేములవాడ:**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 71మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టారు. 14 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు,57 మందికి జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# మూడ్రోజులుగా వరద నీటిలోనే దళితులు

**వేద న్యూస్, ఎల్కతుర్తి:**




ఎల్కతుర్తి ఎస్సీ కాలనీ వాసుల కష్టం నాయకులకు ఎవరికీ పట్ట లేదని, మొంథా తుపాను వల్ల వచ్చిన వరదకు కాలనీప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం ఆయన మండలకేంద్రంలోని కాలనీలో పర్యటించారు. కాలనీవాసులను సమస్యలను అడిగి తెలుసుకుని.. అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మూడు రోజుల నుంచి కాలనీ మొత్తం మురికి నీటిలోనే జీవనం కొనసాగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని పరిశీలించినట్టు వెల్లడించారు. మొత్తం కాలనీలోని ఇండ్లు మాత్రమే కాకుండా పంట పొలాలు మునిగి పోయి రైతులు తీవ్ర నష్టంలో ఉన్నారని వెల్లడించారు. ఎన్ హెచ్%-%563 పనుల పేరుతో మురికినీటి కాలువలను మూసేయడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కన్నీళ్లు కనిపించవా? అని అడిగారు. నాయకులకు ఓటు అడిగేటప్పుడు ఇల్లు దొరుకుతుంది కానీ, ఇప్పుడు ఆ ఇండ్లు నీళ్లలో మునిగిపోయినా ఎవరికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.

కాలనీ వాసులు తమ బాధలు చెబుతుండగా, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ వెంటనే ఆయా సమస్యలను ఎంపీడీవో విజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. సదరు అధికారి ..స్పందించి జిల్ల ఎన్‌హెచ్ ప్రాజెక్ట్ మేనేజర్‌కు ఫోన్ చేసి కాలువ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్య శాశ్వత పరిష్కారానికి తాను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్తానని, ఇది తన బాధ్యతని శ్రీకాంత్ చెప్పారు. తమ దుస్థితి చూడటానికి పదేండ్లు ఎవరూ రాలేదని కాలనీ వాసులు వారి గోడును వెల్లబుచ్చుకున్నారు. కార్యక్రమంలో గొర్రెల కాపరుల కన్వీనర్ వెంకటేశ్ బీజేపీ నేతలు కంచర్ల శంకరయ్య, జనగాని కిష్టయ్య, అల్లి కుమార్, మంతుర్తి తిరుపతి యాదవ్, రైతులు బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ జాగ్రత్తలతో మీ కిడ్నీలు పదిలం

**వేద న్యూస్, జమ్మికుంట:**



మానవ శరీరంలో చాలా ముఖ్యమైన అవయవాలలో కిడ్నీలు కీలకమైనవి. అవి రక్తాన్ని శుభ్రపరిచి, వ్యర్థపదార్థాలను తొలగిస్తాయని.. శరీరంలో నీరు, ఖనిజాల సమతుల్యతను కాపాడుతాయని ప్రముఖ మూత్రపిండాల వ్యాధి నిపుణులు డాక్టర్ కానుగుల గీతాంజలి నరేశ్ తెలిపారు. సోడియం, పొటాషియం, క్యాల్షియం వంటి ఖనిజాలను సమతులంగా ఉంచేవి కీడ్నీలని, కిడ్నీల ఆరోగ్యంపైన అందరూ దృష్టి సారించాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి వంద మందిలో ఏడుగురికి కిడ్నీ సమస్యలున్నాయని, దేశంలోనే తెలంగాణలో అత్యధికంగా కిడ్నీ సమస్యలున్న పేషెంట్స్ ఉన్నట్టు ఇటీవల ఓ అధ్యయనంలో వెల్లడయింది. ఈ నేపథ్యంలోనే ఉత్తర తెలంగాణలో మొట్టమొదటి మహిళా కిడ్నీ సర్జన్ అయిన ఆమె కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఆహారం, జీవనశైలి మార్పులతో కిడ్నీ సంబంధిత సమస్యల ముప్పు నుంచి తప్పించుకోవచ్చని వెల్లడించారు.

**కొబ్బరి నీళ్లు తీసుకోవచ్చు**

కిడ్నీ సంబంధిత సమస్యలు రావడానికి జన్యుపరంగా కానీ కుటుంబ సభ్యుల హిస్టరీ ఆధారంగా రావచ్చని డాక్టర్ గీతాంజలి తెలిపారు. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా నివారణకు సిట్రిక్ ఆమ్లాలు అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలని చెప్పారు. కిడ్నీ సంబంధిత సమస్యలు లేదా ఒకసారి రాళ్లు వచ్చిన వాళ్లు తప్పనిసరిగా ప్రతీ 6 నెలలకోసారి లేదా ఏడాదికోసారి తప్పనిసరిగా డాక్టర్ వద్దకు వెళ్లి టెస్టులు చేసుకోవాలన్నారు. ఉప్పు తక్కువగానే తీసుకోవాలని చెప్పారు. ఒకసారి కిడ్నీలో రాళ్లు వచ్చిన వారికి మళ్లీ వచ్చే అవకాశాలూ ఉంటాయని స్పష్టం చేశారు. ఐదేండ్లలో 50 శాతం, ఏడేండ్లలో 70 శాతం, 10 ఏండ్లలో వంద శాతం వచ్చే చాన్సెస్ ఉంటాయని పేర్కొన్నారు. మాంసం అధికంగా తీసుకోవడం వల్ల కూడా కిడ్నీలలో రాళ్లు ఏర్పడతాయని తెలిపారు. సిట్రస్ ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల కిడ్నీలలో రాళ్లు ఏర్పడకుండా నివారణ జరుగుతుందని వివరించారు. ఇకపోతే కిడ్నీలలో రాళ్లు కరిగిపోవడం అనేది అపోహ మాత్రమేనని, అలా జరగబోదని వెల్లడించారు. పాలకూర, ఆలుగడ్డ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, టమాటాలు, కొబ్బరినీళ్లు తీసుకోవచ్చని చెప్పారు. ఇవి శరీరంలో ఖనిజాల సమతుల్యంలో తగు పాత్ర పోషిస్తాయన్నారు. ప్రతిరోజూ తప్పనిసరిగా రెండున్నర లీటర్ల నీటిని ప్రతిఒక్కరూ తీసుకోవడం ఉత్తమమన్నారు. ఫీల్డ్ వర్క్‌కు వెళ్లే వారు ఇంకొంచెం ఎక్కువగా తీసుకున్నా పర్లేదని తెలిపారు. అయితే, రెండున్నర లీటర్ల నీటిని ఒకేసారి కాకుండా తరచూగా తీసుకోవాలని, ప్రతీ అరగంటకోసారి తీసుకోవాలని చెప్పారు. కిడ్నీ సంబంధిత సమస్యల పరిష్కారం, వైద్యం కోసం జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని సంప్రదించొచ్చు. ప్రతీ ఆదివారం సదరు ఆస్పత్రిలో ప్రముఖ మూత్రపిండాల వ్యాధి నిపుణులు, ఉత్తర తెలంగాణలో మొట్టమొదటి మహిళా కిడ్నీ సర్జన్ డాక్టర్ కె.గీతాంజలి నరేశ్ ఎంఎస్ ఎంసీహెచ్ యూరాలజీ అందుబాటులో ఉంటారు. లేజర్, లాప్రోస్కోపిక్ పద్ధతిలో కిడ్నీకి సంబంధించిన ఆపరేషన్లను చేయనున్నారు.

# అటవీ టేకు దొంగలు స్వాధీనం



**వేద న్యూస్, తాడ్లపేట:**

విశ్వసనీయ సమాచారం ఆధారంగా తాడ్లపేట అటవీ రేంజ్ అధికారిణి సుష్మ రావునాయకత్వంలో తాడ్లపేట రేంజ్ సిబ్బంది కొత్తమామిడిపల్లి గ్రామానికి వెళ్లి, ఆ గ్రామానికి చెందిన లడ్డు అలియాస్ గనిశెట్టి కార్తీక్ ఇంటిపై రైడ్ నిర్వహించారు. ఈ ఆపరేషన్ లో ఎఫ్‌బిఓ (డాగ్ స్క్వాడ్) అనిల్ , హంటర్ డాగ్ కూడా బృందంతో కలిసి పాల్గొన్నారు. మొత్తం 8 అటవీ టేకు దుంగలు, మొత్తం పరిమాణం 0.389 క్యూబిక్ మీటర్లు, టేకు దుంగల అంచనా విలువ రూ.33,606 విలువ గల టేకు దుంగలను స్వాధీనం చేయబడ్డాయి. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

# పి.సుదర్శన్ రెడ్డిని కలిసిన నాయకులు



**వేద న్యూస్, రుద్రూర్ :**

బోధన్ శాసనసభ్యులు, రాష్ట్ర సీనియర్ నాయకుడు పి.సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారులుగా ప్రభుత్వం నియామకం చేయడం పట్ల రుద్రూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి హైదరాబాద్ లోని పి.సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు తాహెర్ బీన్ అందాన్, షేక్ నిస్సార్, పార్వతి ప్రవీణ్, గౌస్, గాండ్ల సాయిలు తదితరులు ఉన్నారు.

# బోధన్ నుండి కాలినడకన శబరిమలైకి



**వేద న్యూస్, రుద్రూర్ :**

బోధన్ నుండి శబరిమలై వరకు అయ్యప్ప స్వాములు శనివారం మహాపాదయాత్ర ప్రారంభించారు. బోధన్ నుండి రుద్రూర్ మీదుగా శబరిమలై కు పాదయాత్రను కొనసాగిస్తారు వీరికి రుద్రూర్ అయ్యప్ప స్వాములు ఘన స్వాగతం పలికారు. అనంతరం అయ్యప్ప స్వాములకు పండ్లు పంపిణీ చేశారు. పాదయాత్ర చేస్తున్న వారిలో బోధన్ నుండి స్వాములు జుక్కల్ వార్ గంగాధర్, కోట్న లక్ష్మణ్, దాసరి శ్రీనివాస్, చెరుకుల నారాయణ, కంచోజు సత్యనారాయణ రుద్రూర్ నుండి దుర్కి చిన్న గంగారాం స్వాములు ఉన్నారు. రుద్రూర్ వాసులు వీరికి శుభ యాత్ర జరగాలని స్వామి వారి కృపా కటాక్షాలు వీరికి చేకూరాయాలని తెలియజెశారు. ఈ కార్యక్రమంలో పద్మ ప్రదీప్, పత్తి రాము, ఇందూర్ కార్తిక్, పార్వతి మురళి, తోట సంగయ్య, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ



**వేద న్యూస్, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా సుల్తాన్ నగర్ , నటరాజ్ నగర్ , బి శంకర్ లాల్ నగర్ , నేతాజీ నగర్ లలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇంటింటికి తిరిగి ఓటర్ లను కలసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వం లో చేస్తున్న పలు అభివృద్ధి , సంక్షేమ పథకాల అమలు ను ఓటర్ల ను కలసి మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు . పేదల సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ. 500కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. నవీన్ యాదవ్ స్థానికుడు కావడంతో ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందన్నారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఇంటికి స్వయంగా వెళ్లి వారితో కలసి చర్చించారు. పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారం లో భాగంగా ఎర్రగడ్డ బస్తీలలో మోటార్ సైకిల్ పై తిరిగి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ విస్తృతంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో పెద్ద ఎత్తున మహిళలు , కార్యకర్తలు తరలివచ్చి ప్రచారం లో పాల్గొన్నారు . ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి, కార్పొరేటర్ విజయ రెడ్డి తదితరులు మంత్రి వెంట ప్రచారం లో పాల్గొన్నారు.

# సంఖ్యాశాస్త్రంలో విస్తరణోపన్యాసం

**వేద న్యూస్, హైదరాబాద్ :**



విస్తరణోపన్యాసం ఇస్తున్న డా.శర్మ

హైదరాబాద్ ప్రభుత్వ సిటీ కళాశాల గణితశాస్త్రం %౿% సంఖ్యాశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ లో ప్రాబబిలిటీ నమూనాలు, వాటి అప్లికేషన్' అనే అంశంపై ఒక విస్తరణ ఉపన్యాసం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వక్తగా ఉస్మానియా విశ్వవిద్యాలయం, సంఖ్యాశాస్త్ర విభాగం సహాయ ఆచార్యులు డా.రాఘవేంద్ర శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ, పిజి విద్యార్థులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. తన ఉపన్యాసంలో రాఘవేంద్ర శర్మ, ఆధునిక గణనాత్మక రంగాలలో ముఖ్యంగా మెషీన్ లెర్నింగ్ మరియు కృత్రిమ మేధలో ప్రాబబిలిటీ మోడల్స్ ప్రాధాన్యతను వివరించారు. ఆయన పలు ప్రాయోగిక వినియోగాలను ఉదాహరణలతో వివరించి, సిద్ధాంతాత్మక జ్ఞానాన్ని వాస్తవ ప్రపంచ అన్వయంతో అనుసంధానించే విలువైన అంశాలను పంచుకున్నారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఉన్నత విద్య, పరిశోధనల వైపు ఆలోచన చేయాలని ప్రేరణనందించారు. ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగాధిపతి డా.శ్రీనివాస రెడ్డి, విభాగ అధ్యాపకులు షన్ముఖ్, జైదేవ్, మనోజ్, రుచితలు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన ఇచ్చారు. చివరగా వక్తకు ధన్యవాదాలు తెలుపుతూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఘనంగా ట్రావెల్స్ కార్యాలయం ప్రారంభం

**వేద న్యూస్, హనుమకొండ :**




హనుమకొండ సుబేదారి చిన్న మసీదు పక్కన అల్ తవక్కల్ టూర్స్ అండ్ ట్రావెల్స్ కొత్త కార్యాలయాన్ని శనివారం ట్రావెల్స్ యజమాని మొహమ్మద్ అబ్దుల్ వాజిద్ ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మౌలానా యూసుఫ్ జాహిద్ సాహబ్ (మాజీ చైర్మన్, ఖాదీ విలేజ్ బోర్డు ఇండస్ట్రీస్, తెలంగాణ), మొహమ్మద్ అబ్దుల్ అలీ జుబేర్ (ఇండియన్ నేషనలిస్ట్ మూవ్‌మెంట్ ఇనం జనరల్ సెక్రటరీ), మొహమ్మద్ జిలానీ (కాంగ్రెస్ మైనార్టీ సిటీ లీడర్, బీదర్) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యజమాని మొహమ్మద్ అబ్దుల్ వాజిద్ మాట్లాడుతూ "హజ్ మరియు ఉమ్రా ప్యాకేజీలు అత్యంత తక్కువ ధరల్లో, అందరికీ అందుబాటులో ఉండే రీతిలో అందిస్తున్నామన్నారు. సౌకర్యవంతమైన హోటల్ ఫెసిలిటీలు, సౌదీ అరేబియాలో నేరుగా తెలంగాణ ఫుడ్, వాకబుల్ డిస్టెన్స్‌లో (300%-%400 మీటర్లు) ఉన్న ఉత్తమ వసతి సదుపాయాలు కల్పిస్తున్నాం. లేడీస్ మరియు జెంట్స్ కోసం ప్రత్యేక గైడ్‌లతో పాటు మక్కా%-%మదీనా లో అన్ని సౌకర్యాలు అందించేలా సేవలు అందిస్తున్నాం" అన్నారు. గత మూడు సంవత్సరాలుగా మక్కా, మదీనాలో వసతి సదుపాయాలు అందిస్తున్నట్లు, ఇకపై వరంగల్, హనుమకొండ ప్రాంతాల నుంచి వెళ్లే యాత్రికులకూ మంచి సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ మినాజ్ సాహబ్, సమియుల్లాహ్ హుసైనీ సాహబ్, మొహమ్మద్ మిన్హాజ్ సాహబ్ (జహీరాబాద్), మొహమ్మద్ అబ్దుల్లా ఫాజిల్ సాహబ్, సయ్యద్ రయీస్, సయ్యద్ ముబీన్, మొహమ్మద్ ఇమ్తియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ బీబీ పాటిల్ కి జన్మదిన శుభాకాంక్షలు

**వేద న్యూస్, టేక్మాల్:**



జహీరాబాద్ మాజీ ఎంపీ, ప్రజాహిత నాయకుడు బీబీ పాటిల్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ టేక్మాల్ మండల బీజేపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రజాసేవలో చూపిస్తున్న కృషి, నిస్వార్థ సేవ భావనకు అభినందనలు తెలిపారు. టేక్మాల్ మండలంలోని పార్టీ నాయకులు, బీబీ పాటిల్ గారు ఆరోగ్యంగా, దీర్ఘాయుష్మంతుడిగా ఉండి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రెడ్యా నాయక్, మహిళా మోర్చా నాయకురాలు మల్లిక, జిల్లా కౌన్సిల్ సభ్యులు సిద్ధిరాములు,జిల్లా బీజేపీ నాయకులు ఎల్లుపేట రాజు, మండల నాయకులు అశోక్ పాల్గొన్నారు.

# ఎకరాకు 40వేల నష్టపరిహారం అందించాలి

**వేద న్యూస్, చొప్పదండి :**




చొప్పదండి రైతాంగాన్ని ఆదుకోవాలని చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లుగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వ్యవహారం ఉందని, మొంథా తుపాను వల్ల పంట నష్టం జరిగి రైతులు కన్నీరు పెడుతుంటే కాంగ్రెస్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటు గా వ్యాఖ్యానించారు. తుఫాన్, అకాల వర్షాల వల్ల చొప్పదండి మండలంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని శనివారం రోజున బిజెపి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన ఆందోళన చేపట్టి ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మొంథా తుపాను వల్ల జిల్లా వ్యాప్తంగా లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు. పంట చేతి కచ్చే సమయానికి వేల మంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, కొన్ని ప్రాంతాల్లో పంట నీట మునిగిపోతే, మరికొన్ని ప్రాంతాల్లో పంటలు కొట్టుకుపోయాయని తెలిపారు. పంట నష్టపోయిన రైతుల బాధ వర్ణనాతీతమని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా వరి పంట ఎకరానికి పెట్టుబడి రూ.40వేలు ఖర్చు అవుతుందని, అందుకే రైతులకు ఎకారానికి రూ.40 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. యాసంగి పంటకు క్వింటాల్ కు 500 బోనస్ ఇస్తామని రైతులను మోసం చేసిందని, గత ఆగస్టు, సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు కూడా సుమారు పంట నష్టం వాటిల్లిందని, అంతకు ముందు ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాలకు సుమారు వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, అపుడు వరద ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి ఎకరాకు రూ.పదివేల పరిహారం ప్రకటించారు. కానీ ఆ బాధిత రైతులకు ముఖ్యమంత్రి ప్రకటించిన ఆర్థిక సహాయం ఇప్పటి వరకు అందించిన దాఖలాలే లేవన్నారు. ఈ ఏడాదే కాదు, గత ఏడాది కూడా ప్రకృతి వైపరీత్యాలకు నష్ట పోయిన రైతులకు ప్రభుత్వ పరిహారం సరిగా అందించలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 23 నెలల్లో ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన పంటనష్టమెంత, రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహాయం ఎంతనే అంశంపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభక్క మాట్లాడుతూ హుస్నాబాదులో పంట నష్టపోయిన తారమ్మకు అందించిన నష్టపరిహారం మాదిరిగానే ప్రతి ఒక్క రైతుకి పరిహారం అందించాలని కోరారు. అకాల వర్షానికి తడిసిపోయిన పంట ఏ పరిస్థితుల్లో ఉన్నా కూడా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తాలు, తేమ, తరుగు పేరిట రైతాంగాన్ని వేధించకుండా, పూర్తిస్థాయిలో పంటను కొనుగోలు చేసి, బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ శాసనసభ్యురాలు బొడిగె శోభక్క, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షుడు మోగిలి మహేశ్, మాజి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, కోటేష్, గట్టయ్య, శంకర్, భూమిరెడ్డి, సారయ్య, సాయి కృష్ణ, నర్సింహ రెడ్డి, శివశంకర్, కుమార్, శ్రీను, సురేష్, రాజేందర్, కోటేష్, శ్రీనివాస్, అంజయ్య, రవి, వేణు, అఖిల్, సురేష్, ఆదిత్య, రాజు, అకిల్, శ్రీను, శ్రీకాంత్, ఆకాష్ తదితరులు ఉన్నారు.

వేద న్యూస్

ఆదివారం నవంబర్ 02, 2025

# ఇంటింటి ప్రచారం



**వేద న్యూస్, రుద్రూర్ :**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం, షైక్పేట్ డివిజన్ 24వ బూత్ ఇంచార్జ్ ఇందూర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్, మండల నాయకులు షేక్ నిస్సార్, గౌస్, ఇందూర్ కార్తీక్, పార్వతి ప్రవీణ్, గాండ్ల శ్రీను, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నోట్ బుక్కుల పంపిణీ



**వేద న్యూస్, మెట్ పల్లి :**

మేడిపల్లి(పడమర) ఉన్నత పాఠశాలలో గ్రామ పెద్దలచే విద్యార్థులకు నోటుబుక్కులు అందించారు. వివిఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కాలేజ్ హైదరాబాద్ వారి సహకారంతో అడ్వకేట్ గడ్డం ప్రశాంత్ ,బిజెపి జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ , గడ్డం దుర్గాప్రసాద్ మన మేడిపల్లి గ్రామ ప్రాథమిక మరియు హై స్కూల్ విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ చేశారు. ఈ మధ్య పాఠశాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాల నుండి పాఠశాలను కాపాడాల్సిన బాధ్యత మీదే అని, చదువు కంటే ముందు సంస్కారం ముఖ్యమని తెలియజేస్తూ పాఠశాల ప్రాంగణాన్ని పాడుచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని తెలియజేశారు. నోటు బుక్కులు పంపిణీ చేసినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు నాగమణి, శ్రీదేవి, పద్మలత, నాగన్న, జ్యోతి, భీమన్న, లక్ష్మి , సొప్పరి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మన్యం ఉత్పత్తులను ప్రోత్సహించాలి



**వేద న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా :**

పండించే ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర అన్నారు. శనివారం స్థానిక ఐటిడిఎ పెట్రోల్ బంక్ వద్ద జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సమాఖ్య సంఘం ఏర్పాటు చేసిన కేఫ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన్యం ఉత్పత్తులు నాణ్యమైనవని అన్నారు. మన్యం కేఫ్ ద్వారా స్థానిక గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయని, స్థానిక పంటలు, ఆహార పదార్థాలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి సుధారాణి, కొప్పల వెలమ డైరెక్టర్ గొట్టపు వెంకట నాయుడు, గిరిజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా బురద తొలగింపు పనులు చేపట్టండి



**వేద న్యూస్, వరంగల్ :**

వేగవంతంగా బురద తొలగింపు పనులు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం హన్మకొండ పరిధి లోని వాజ్ పేయి కాలనీ, టీవీ టవర్ కాలనీ ప్రగతి నగర్ వివేక్ నగర్ అమరావతి నగర్ సమ్మయ్య నగర్ వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి పునరుద్ధరణ పనులు చేపట్టడానికి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వరద ప్రభావం వల్ల దెబ్బతిన్న ఇళ్ల తోపాటు ఏర్పడ్డ నష్టాన్ని అంచనా వేయాలని యంత్రాలతో పాటు పెద్ద సంఖ్యలో సిబ్బంది వినియోగించి ఏర్పడ్డ చెత్త తో పాటు బురదను వేగవంతంగా తొలగించాలని లేకుంటే వ్యాధుల సంక్రమణ జరుగుతుందని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో సరఫరా అవుతున్న తాగునీటిని పరిశీలించి కలిషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి , ఈఈ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జీఎఫ్ అండర్ -19 అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు

**వేద న్యూస్, చొప్పదండి :**

ప్రాంతీయ క్రీడా పాఠశాల, కరీంనగర్ మైదానంలో శనివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎస్ జీ ఎఫ్ అండర్ -19 అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో చొప్పదండి మండలం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల /కళాశాల, రుక్మాపూర్ విద్యార్థులు పాల్గొని పతకాలు గెలచుకొన్నారు. కె. హోమ్ రాజ్ 400 మీ రన్నింగ్ గోల్డ్ మెడల్, జె. అచల్ సిల్వర్ మెడల్, జి. గణేష్ లాంగ్ జంప్, గోల్డ్ మెడల్ మరియు 100 మీ రన్నింగ్ సిల్వర్ మెడల్, జె. రోషన్ రన్నింగ్ 300మీ సిల్వర్ మెడల్ గెల్చుకొన్నారు. ఈ విద్యార్థులు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. విజేతలైన విద్యార్థులను సుమన్, పిఈటీ లను పాఠశాల డైరెక్టర్ కర్నల్ రాజా దత్త, ప్రిన్సిపాల్ వి. లింగయ్య, శ్రీనివాస్ ఎస్ విపి, ప్రమోద్, రాజు,జెవిపిలు అభినందించారు.

# అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

**-ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్**




విద్యార్థినులు,మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.జిల్లాలో షీ టీమ్ బృందం విద్యాసంస్థల్లో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో ర్యాగింగ్ ఇవిటీజింగ్ పోక్సో షీ టీమ్స్ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.గడిచిన 10 నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 27 ఎఫ్ ఐ ఆర్ లు,35 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియెక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని, ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని, మరేక్కడ్కెన ల్కెంగిక వేధింపులకు గురౌ వుతున్న, ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విధ్యార్థునులు, బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కెర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యా సంస్థలల్లో ఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు, పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# స్వాతంత్ర పోరాటంలో గిరిజనుల పాత్ర కీలకం

**వేద న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా :**



స్వాతంత్ర పోరాటంలో గిరిజన నాయకులు, ప్రజలదే కీలక పాత్రని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి అన్నారు. నవంబర్ 1నుండి 15 వరకు జరిగే జన్ జాతీయ గౌరవ దినోత్సవం కార్యక్రమంలో స్వతంత్ర సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను శనివారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ అధ్యర్యంలో గిరిమిత్ర భవనంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాటాలు చేసిన వాళ్లలో మన గిరిజనులు ఉండటం మనకెంతో గర్వకారణమన్నారు. గిరిజనులు స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఉండడానికి ముఖ్య కారణం బిర్సా ముండా అని తెలిపారు. గిరిజనుల కోసం ఆయన చేసిన పోరాటమే ఈనాడు గిరిజన జాతి గుర్తింపు కలిగి జీవిస్తోందని పేర్కొన్నారు. ప్రతీ మండలంలోనూ బిర్సా ముండా జయంతి వేడుకలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమం కోసం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ మానవజాతి మనుగడలో మూలం ఆదివాసీలేనని అన్నారు. బ్రిటిష్ వారు భరతదేశాన్ని పాలించే రోజుల్లో గిరిజన ప్రజలను హీనంగా చూసేవారని, గిరిజనుల ఆస్తులను, మానప్రాణాలను హరించే బ్రిటిష్ వారి నుండి గిరిజనుల ఏకతాటిపై తీసుకువచ్చి వారి మానప్రాణాలను కాపాడిన గొప్ప నాయకుడు బిర్సా ముండా అని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, బిర్సా ముండా ఆత్మస్ఫూర్తి దిశగా గిరిజనుల ఆర్థిక, సామాజిక స్థితి మెరుగుపరచడానికి మరింత కృషి చేస్తామని శాసన సభ్యులు విజయ చంద్ర తెలిపారు. జాయింట్ కలెక్టర్ మరియు ఇంచార్జి గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బిర్సా ముండా భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఒక స్ఫూర్తిదాయకమైన నాయకుడని కొనియాడారు. గిరిజనుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం, త్యాగం మనందరికీ ఆదర్శప్రాయమైందని, యువత ఆయన ఆత్మస్ఫూర్తిని అవలంబించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. బిర్సా ముండా త్యాగం, గిరిజన హక్కుల కోసం చేసిన పోరాటం యువతకు స్ఫూర్తి. ఆయన ఆదర్శాలను అనుసరించాలని సూచించారు. జిల్లాలో అనుకోని సంఘటన జరగడం బాధాకరమని, విద్యార్థుల తల్లిదండ్రులు సహకారం చాలా గొప్పదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, శాసన సభ్యులు, జాయింట్ కలెక్టర్, గిరిజన సంఘ నేతలు బిర్సా ముండా చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. ముందుగా బిర్సా ముండా జయంతి సందర్భంగా పార్వతీపురం ఆర్టిసి కాంప్లెక్స్ నుండి ఐటిడిఎ కార్యాలయం వరకూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ ధర్మ చంద్రా రెడ్డి, రాష్ట్ర గిరిజన సంక్షేమ సంస్థ సభ్యులు తేజోవాణి, కొప్పల వెలమ డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు, గిరిజన సంఘ నాయకులు, విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**




స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బీ లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సీ లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డీ లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి ఏ జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి సీ, క్యాటగిరి డీ లలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమా ఉమారాణిలు, వరంగల్, వర్ధన్నపేట తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ డి టి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ హెల్త్ క్యాంప్ సక్సెస్

- లలిత దంతవైద్యశాలలో..
- పేషెంట్స్‌కు ఉచిత మందుల పంపిణీ
- సిల్వర్ జూబ్లీ పూర్తి చేసుకున్న ఆస్పత్రి
- చక్కటి వైద్య సేవలందిస్తున్న డాక్టర్ ఏ శ్రీకాంత్ రాజు





**వేద న్యూ, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్‌లో గల లలిత దంత వైద్యశాలలో ఉచిత వైద్య శిబిరం విజయవంతమయింది. లలిత దంత వైద్యశాల ప్రారంభమై పాతికేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఫ్రీ క్యాంప్ నిర్వహించగా, పేషెంట్స్ పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సుమారు వందకు పైనే పేషెంట్స్ జమ్మికుంట పట్టణ, మండల, పరిసర ప్రాంతాల నుంచి వచ్చి చెకప్ చేయించుకున్నారు. 2000, నవంబర్1న ప్రారంభమైన ఆస్పత్రి సిల్వర్ జూబ్లీ పూర్తి చేసుకుని .. ప్రజాసేవలో ముమ్ముందుకు సాగుతుండటం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సేవలో ఆస్పత్రి మరింత కాలం ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సేవాభావంతో ముందుకెళ్తున్న డాక్టర్ ఏ శ్రీకాంత్ రాజు

తన తల్లి లలిత కోరిక మేరకు పవిత్రమైన వైద్య వృత్తిలోకి వచ్చి ప్రజాసేవలో పాతికేళ్లు పూర్తి చేసుకుని ముందుకు సాగుతున్న డాక్టర్ ఏ శ్రీకాంత్ రాజును పలువురు అభినందించారు. ఆయన జనం సేవలో మరింత ముందుకెళ్లాలని పలువురు శ్రేయోభిలాషుల ఆశీస్సులు అందజేశారు. తల్లిదండ్రుల దీవెనతో పాటు తన తండ్రి జమ్మికుంట తొలి డాక్టర్ ఎర్రంరాజు నరసింహరాజు వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మనవడిగా ప్రజాసేవలో చక్కటి పేరును ఇప్పటికే సంపాదించుకున్నారని, శ్రీకాంత్ రాజు భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలను ప్రజలకు అందించి.. ప్రజా వైద్యుడిగా పేరు గడించాలని పలువురు ఆకాంక్షించారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన తూడి లచ్చన్న

**వేదన్యూస్, గంగాధర :**



కాంగ్రెస్ పార్టీ నాయకుడు తాళ్ల సురేష్ తల్లి ఇటీవల మృతిచెందిన సందర్భంగా, గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు తూడి లచ్చన్న శనివారం గంగాధర మండల కేంద్రంలోని సురేష్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా లచ్చన్న మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఎల్. యువసేన సభ్యులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073